





శుక్రవారం 10-4-2026 పేజీలు : 6

బేటి బచావో-బేటి పడావో కింద

## కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్

సంగారెడ్డి, ఏప్రిల్ 9:

జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో--బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం...

మిగతా 3లో...

### కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వెళ్లి

# అనంతలోకాలకు

- అనస్థీషియా వికటించిచడమే కారణమా- సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం!
- గుట్టు చప్పుడు కాకుండా గాంధీకి తరలింపు- మార్గమధ్యంలోనే భార్గవి మృతి
- రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబం - తల్లి ప్రేమకు దూరమైన 4,5యేళ్ళ చిన్నారులు
- శోకసంద్రంలో వెండి కోల్ - యువకుల చొరవతో చందాలు చేసి దహణ సంస్కారాలకు ఆర్థిక సాయం
- చౌటకూరు మండలం వెండికోలులో ఘటన



అందోలు, ఏప్రిల్09, (ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వెళ్లిన ఓ మహిళ అనంత లోకాలకు చేరిన ఘటన చౌటకూర్ మండలం వెండి కోలులో జరిగింది. వెండి కోలు గ్రామానికి చెందిన కుమ్మరి మురళి సతీమణి భార్గవి(28) లకు ఇద్దరు పిల్లలు (అబ్బాయి 5 సంవత్సరాలు అమ్మాయి 4 సంవత్సరాలు) ఉన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేందుకై సమీపంలోని జిల్లా ఆసుపత్రిలో చేరగా.. డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఫిట్స్ వచ్చి ప్రాణాపాయస్థితిలోకి వెళ్ళింది. పరిస్థితి చేతులు దాటిందని గమనించిన ఆసుపత్రి సిబ్బంది తమను తాము సేఫ్ జోన్ లో ఉంచుకునేందుకు భార్గవి బంధువులకు పట్టణంలోని పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. గాంధీ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలోనే భార్గవి శ్వాస విడిచింది. కాగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ఆసుపత్రికి వెళ్లిన తమ గ్రామస్తురాలు భార్గవి శవంగా తిరిగి రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెళ్లేటప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉండి, గ్రామం నుండి నడుచుకుంటూ వెళ్లిన భార్గవి ఆపరేషన్ సమయంలో డాక్టర్ల పర్యవేక్షణ లోపం వల్లే మరణించి ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భార్గవి పూర్తి ఆరోగ్యంగా ఉండి ఆసుపత్రికి వెళ్లిందని, గతంలో భార్గవికి ఎటువంటి ఫిట్స్ లేదని స్పష్టం చేశారు.

మిగతా 3లో...

### భర్త అప్పు చెల్లించలేదని వృద్ధురాలైన

## భార్యను చెట్టుకు కట్టేశారు

అంగన్వాడి టీచర్ పై అన్యాయాన్ని ఖండించిన పలు సంఘాలు. వక్తలు



కల్హేర్. 9.ఏప్రిల్.ట ప్రజా జ్యోతి :

సంగారెడ్డి జిల్లా కంగ్టీ మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన 61 ఏళ్ల వసంత కుమారి అదే మండలంలోని రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్గా పని చేస్తున్నారుఆమె భర్త ప్రభాకర్రావు. గత కొంతకాలంగా హెచ్బీఎం ఫైనాన్స్ పేరుతో వ్యాపారం చేస్తూ స్థానిక గ్రామస్థుల వద్ద పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు సమాచారం. అయితే ఆ డబ్బును తిరిగి చెల్లించడంలో ఆయన విఫలమవ్వడమే కాకుండా


మిగతా 4లో...

# తూప్రాన్‌లో వినూత్న నిరసన - కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి రావాలంటూ గ్రామస్తుల డిమాండ్



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 09:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామస్తులు చాటింపు వేసి వినూత్న నిరసన చేపట్టారు. కెసిఆర్ వేషధారణలో గ్రామంలో తిరిగిన వ్యక్తికి మహిళలు తమ సమస్యలను వివరించి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రధాన డిమాండ్లు: సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు స్తంభాలు, డిగ్రీ కళాశాల, కోర్టు ఏర్పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి,తూప్రాన్ రింగ్ రోడ్,ఫైర్ స్టేషన్, అర్బన్ పి హెచ్ సి ఏర్పాటు,బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం,చెక్ డ్యామ్ వద్ద బ్రిడ్జిలు, గ్రామాల రహదారులు, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం, హైటెక్ ప్రభుత్వ పాఠశాల మంజూరు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల ఆవేదన.ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్యేను నేరుగా కలవలేక, ఆయన చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వాల్సి రావడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని తూప్రాన్ ప్రజల గట్టి డిమాండ్ చేస్తున్నారు.

# తూప్రాన్ సాయిబాబా ఆలయంలో మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 09:** తూప్రాన్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం భక్తి వాతావరణం నెలకొంది. మాజీ జడ్పీటిసి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి సాయిబాబాను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా, భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్ కుమార్, విష్ణు, అశోక్ తదితరులను పూజారి పూలవతో సత్కరించారు.

# రేషన్ దుకాణాల డీలర్లతో తహసీల్దార్ ప్రత్యేక సమావేశం

**-రేషన్ పంపిణీపై అధికారుల కఠిన ఆదేశాలు-క్రమపద్ధతిలో రేషన్ పంపిణీ తప్పనిసరి**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 09:** వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని మొత్తం 25 రేషన్ దుకాణాల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలంటూ తహసీల్దార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ,మండలానికి 3 నెలల రేషన్ బియ్యం అందిన నేపథ్యంలో, టోకెన్ పద్ధతి ద్వారా క్రమపద్ధతిలో ప్రజలకు పంపిణీ చేయాలని,ప్రతి రేషన్ కార్డు దారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి బియ్యం అందేలా చూడాలని,రద్దీ, గందరగోళం లేకుండా సీరియల్ ప్రకారం టోకెన్లు జారీ చేయాలని,ప్రతి రేషన్ డీలర్ తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. రేషన్ షాప్ వద్ద వివరాలతో కూడిన బోర్డు స్పష్టంగా ప్రదర్శించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో తహసీల్దార్‌తో పాటు ఆర్య నర్సింగ్ యాదవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు నీటి సరఫరాకు అంతరాయం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 9:** బోరంచ ఇంటెక్ వెల్ వద్ద ఉన్న సీటీ/బీటీ కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన కేబుల్ వైర్ కాలిపోవడం వల్ల, అక్కడి నుంచి పట్టణానికి సరఫరా అవుతున్న మంచినీటి పంపింగ్ తాత్కాలికంగా నిలిచిపోయిందని మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేబుల్ వైర్ దెబ్బతినడంతో శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో మంచినీటి సరఫరా నిలిచిపోతుందని వెల్లడించారు.అందువల్ల పట్టణ ప్రజలందరూ ఈ పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని ఆయన కోరారు.

# రామ్మోహన్ గౌడ్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడి సత్కారం



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 09:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన వర్గంటి రామ్మోహన్ గౌడ్‌ను మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్ తమ నివాసంలో శాలువా కప్పి అభినందించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన నియామకం పార్టీకి బలాన్ని చేకూర్చుతుందని, భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రామ్మోహన్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**రాయికోడ్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సంగాపూర్ గ్రామానికి చెందిన యేసయ్య (60), కూలీ,రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నిన్న సాయంత్రం పనిమీద ఇంటి నుండి తాటిపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, సంగపూర్ గ్రామ చౌరస్తా సమీపంలో టీవీఎస్ ఎక్సెల్ బండి అదుపుతప్పి పడిపోవడంతో తలకు, కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో కుటుంబ సభ్యులు వెంటనే జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడి నుండి సంగారెడ్డి ఆసుపత్రికి, ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటలకు ఆయన మృతి చెందారు.ఈ ఘటనపై అతని కొడుకు జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# అంగన్వాడీ టీచర్‌ను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**

**- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 9:** కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టి అవమానపరిచిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు డిమాండ్ చేశారు.గురువారం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 7న కంగ్టి మండలం రాసోల్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, టీచర్ భర్త హెచ్‌బిఎస్ ఫైనాన్స్ పేరిట డబ్బులు తీసుకొని మోసం చేశాడని ఆరోపిస్తూ, అంగన్వాడీ టీచర్‌ను చెట్టుకు తాడుతో కట్టి నిర్బంధించడం అత్యంత అమానుష చర్య అని పేర్కొన్నారు.ఈ వ్యవహారం ఇప్పటికే కోర్టులో విచారణలో ఉన్నప్పటికీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఒక మహిళను ప్రజల మధ్య అవమానపరచడం తీవ్రంగా ఖండించదగ్గదని అన్నారు. ఇలాంటి చర్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ ఘటనలో పాల్గొన్న వారిపై వెంటనే చట్టరీత్య చర్యలు తీసుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ పూర్తిగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



# కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వెళ్లి అనంతలోకాలకు

- అనస్థీషియా వికటించిచడమే కారణమా- సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం!
- గుట్టు చప్పుడు కాకుండా గాంధీకి తరలింపు- మార్గమధ్యంలోనే భార్గవి మృతి
- రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబం - తల్లి ప్రేమకు దూరమైన 4,5యేళ్ళ చిన్నారులు
- శోకసంద్రంలో వెండి కోల్ - యువకుల చొరవతో చందాలు చేసి దహణ సంస్కారాలకు ఆర్థిక సాయం
- చౌటకూరు మండలం వెండికోలులో ఘటన





**అందోలు, ఏప్రిల్09, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వెళ్లిన ఓ మహిళ అనంత లోకాలకు చేరిన ఘటన చౌటకూర్ మండలం వెండి కోలులో జరిగింది. వెండి కోలు గ్రామానికి చెందిన కుమ్మరి మురళి సతీమణి భార్గవి(28) లకు ఇద్దరు పిల్లలు (అబ్బాయి 5 సంవత్సరాలు అమ్మాయి 4 సంవత్సరాలు) ఉన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేందుకై సమీపంలోని జిల్లా ఆసుపత్రిలో చేరగా.. డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఫిట్స్ వచ్చి ప్రాణాపాయస్థితిలోకి వెళ్ళింది. పరిస్థితి చేతులు దాటిందని గమనించిన ఆసుపత్రి సిబ్బంది తమను తాము సేఫ్ జోన్ లో ఉంచుకునేందుకు భార్గవి బంధువులకు పట్టణంలోని పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. గాంధీ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలోనే భార్గవి శ్వాస విడిచింది. కాగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ఆసుపత్రికి వెళ్లిన తమ గ్రామస్తురాలు భార్గవి శవంగా తిరిగి రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెళ్లేటప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉండి, గ్రామం నుండి నడుచుకుంటూ వెళ్లిన భార్గవి ఆపరేషన్ సమయంలో డాక్టర్ల పర్యవేక్షణ లోపం వల్లే మరణించి ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భార్గవి పూర్తి ఆరోగ్యంగా ఉండి ఆసుపత్రికి వెళ్లిందని, గతంలో భార్గవికి ఎటువంటి ఫిట్స్ లేదని స్పష్టం చేశారు. కానీ డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే భార్గవి పరిస్థితి విషమించిందని అన్నారు. పరిస్థితిని ముందుగానే గమనించిన ఆసుపత్రి సిబ్బంది తమ పైకి రాకూడదనే ఆసుపత్రి నుంచి పంపించి వేశారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకు దేవాలయాలుగా పరిఢవిల్లాలి కానీ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృత్యు నిలయాలుగా మారుతున్నాయన్నారు. కేవలం డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోవడం బాధాకరమన్నారు. పేదలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఇటువంటి నిర్లక్ష్యపు డాక్టర్లను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. **మానవత్వం చాటుకున్న యువత** :గ్రామానికి చెందిన కుమ్మరి మురళి సతీమణి భార్గవి (28) చనిపోయి శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక భారం మరింత ఇబ్బంది కాకుండా ఉండాలని సదాలోచనతో గ్రామ యువత చొరవ తీసుకొని చందాలు చేసి తలా ఒక చేయి వేసి 19,000 రూపాయలు పోగుచేసి భార్గవి దహన సంస్కారాల కోసం అందజేశారు.

# విద్యుత్, నీటి సమస్యలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 9:** కంగ్టి మండల కేంద్రంలోని బసవ ప్రదీప్ కళ్యాణ మండపంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యు ఎస్) అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ప్రజల వద్దకే చేరాలనే లక్ష్యంతో కంగ్టి మండలంలోని గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, అధికారులను వెంట తీసుకెళ్లి ప్రజల సమస్యలను వినిపించుకునేలా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా వివరించగా, అధికారులు వాటిని నమోదు చేసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకు కంగ్టి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవి కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. లో-వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని తెలిపారు. రైతులకు సాగునీటి కోసం సరిపడా విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలను వెంటనే అరికట్టాలని సూచించారు.నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మాత్రమేనని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలను త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ పై దాడి ఘటనలో విచారణ చేపట్టిన అధికారులు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 9:** ఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కంగ్టి సెక్టార్ రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వసంత కుమారిపై కొంతమంది గ్రామస్తులు దాడి చేసిన సంఘటనకు సంబంధించి గురువారం గ్రామంలో విచారణ చేపట్టినట్లు సిడిపిఓ ఎన్.సుజాత తెలిపారు.గురువారం ఆమె సూపర్వైజర్ బి.సుజాతతో కలిసి రాసోల్ గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కొంతమంది గ్రామస్తులు అంగన్వాడీ టీచర్‌ను తిడుతూ,చెట్టుకు కట్టేసి దాడి చేసినట్లు సమాచారం అందడంతో, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి ఆదేశాలమేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించడం జరిగింది అన్నారు. ప్రాథమిక పరిశీలనలో అంగన్వాడీ టీచర్‌కు ఈ సంఘటనతో ప్రత్యక్ష సంబంధం లేదని, ఆమె భర్త ప్రభాకరరావుకు సంబంధించిన కొన్ని ఆర్థిక లావాదేవీలు హెచ్.బి.ఎన్ ఫైనాన్స్ కారణంగా కొందరు ఈ దాడి చేసినట్లు గుర్తించాము అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు, పూర్తి స్థాయి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే బాధితురాలిపై దాడి చేసిన వారిపై కంగ్టి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందని,తదుపరి విచారణ అనంతరం అంగన్వాడీ టీచర్‌కు వ్యక్తిగత ప్రమేయం ఏమీ లేకపోయినా, అన్యాయంగా ఆమెపై దాడి చేసినట్లు అధికారులు నిర్ధారించారు అన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను మరియు సమాచారాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేశాము అన్నారు.

# బేటి బచావో-బేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ సంగారెడ్డి, ఏప్రిల్ 9:,-** జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో--బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో--బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# భర్త అప్పు చెల్లించలేదని వృద్ధురాలైన భార్యను చెట్టుకు కట్టేశారు

## అంగన్వాడి టీచర్ పై అన్యాయాన్ని ఖండించిన పలు సంఘాలు. వక్తలు

**కల్హే ర్. 9.ఏప్రిల్.ట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా కంగ్టీ మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన 61 ఏళ్ల వసంత కుమారి అదే మండలంలోని రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్గా పని చేస్తున్నారుఆమె భర్త ప్రభాకర్రావు. గత కొంతకాలంగా హెచ్బీఎం ఫైనాన్స్ పేరుతో వ్యాపారం చేస్తూ స్థానిక గ్రామస్థుల వద్ద పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు సమాచారం. అయితే ఆ డబ్బును తిరిగి చెల్లించడంలో ఆయన విఫలమవ్వడమే కాకుండా, గత రెండు రోజులుగా ఎవరికీ కనిపించకుండా పరారీలో ఉన్నారు.భర్త ఆచూకీ తెలియక, తమ డబ్బు తిరిగి రాదన్న ఆందోళనలో ఉన్న బాధితులు, విధులకు హాజరైన వసంతకుమారిని లక్ష్యంగా చేసుకున్నారు. ఆమెకు తన భర్త ఎక్కడున్నాడో తెలియదని చెప్పినప్పటికీ, ఆగ్రహంతో ఊగిపోయిన ఐదుగురు వ్యక్తులు ఆమెను నిర్బంధించారు.**చెట్టు కట్టేసి అవమానం:**ఏప్రిల్ 7వ తేదీన వసంతకుమారి ఎప్పటిలాగే రాసోల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి విధులకు హాజరయ్యారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన అవుటి సాయవ్వ, చాకలి బాలామణి, భూతాలే వైద్యనాథ్ అవుటి బండ్యప్ప, కోటగిరి రాములు అనే వ్యక్తులు ఆమెను అడ్డుకున్నారు. భర్త ప్రభాకర్ రావు తీసుకున్న డబ్బులు గురించి ఆమెను నిలదీశారు.తనకు తన భర్త ఆచూకీ తెలియదని, ఆయన ఇల్లు వదిలి వెళ్లిపోయారని ఆమె మొరపెట్టుకున్నప్పటికీ వారు వినలేదు. వయసు మళ్లిన వృద్ధురాలు అని కూడా చూడకుండా ఆమెను తాళ్లతో కట్టేశారు. ఈ ఘటన చూసిన స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కొంత సమయం తర్వాత గ్రామ పెద్దలు జోక్యం చేసుకోవడంతో ఆమెను బంధ విముక్తురాలిని చేశారు.ఈ ఘటన సంగారెడ్డి జిల్లా



కంగ్టీ మండలం రాసోల్ గ్రామంలో జరిగింది. ఏప్రిల్ 7న ఆమెను నిర్బంధించారు. ఈ విషయంపై బాధితురాలు ఏప్రిల్ 8న కంగ్టీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కంగ్టీ ఎస్సై దుర్గారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెనుకబడిన నారాయణలో ఇలాంటి సంఘటన జరపడం చాలా దురాదృష్టకరమని ఇలాంటి సంఘటన మరొక సారి వృత్తం కాకుండా బాధ్యులు అనే పై కఠిన శిక్షలు తీసుకొని చట్టరీత్య వారికి శిక్షలు నిర్ణయించాలని ఒక స్త్రీ అని చూడకుండా గుంపుగా వెళ్లి ఆమెను హింసించడం మానవత్వానికి ఒక మాయని ఆయన మచ్చగా కలగజేసిన వారికి కనువిప్పు కలగాలని కోరుకుంటున్నాను..

# లారీపై పరుగులు తీసిన 'రైలు' అద్భుత దృశ్యం

**కల్హే ర్. 9.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ జాతీయ రహదారిపై ఈరోజు అద్భుతమైన దృశ్యాన్ని 161 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రజలు వీక్షించారు అది ఏమనగా కనీసం రైల్వే స్టేషన్ గాని రైలు అని చూడాలంటే 150 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తేనే కానీ రైలు కూత గాని రైలు బండి గానీ గూడ్స్ రైలు గాని కనిపించావు అలాంటిది ఈరోజు ఒక లారీపై వెళ్తున్న దృశ్యాన్ని చూసి సంబరాలు చేసుకున్నారు.సాధారణంగా పట్టాలపై పరుగులు తీసే రైలు బోగీలు.. రోడ్డుపై కనిపిస్తే ఆ ఆశ్చర్యమే వేరు. గురువారం జాతీయ రహదారి అటువంటి దృశ్యమే ఆవిష్కృతమైంది. కల్హేర్ మండలం మహదేవపల్లి శివారులో ఒక భారీ లారీపై రైలు బోగీని తరలిస్తుండగా స్థానికులు ఆసక్తిగా తిలకించారు. పట్టాలు వదిలి



రోడ్డుపై సాగిన ఈ 'రైలు. చుకు చుకు రైలు వచ్చింది బతుకు బతుకు జరగండి ఆగినాక ఎక్కండి అని కోటను పాడుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ టీచర్ను చెట్టుకు కట్టిన నిందితులపై కేసు నమోదు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 9:** కంగ్టి మండలంలోని రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ను చెట్టుకు కట్టేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పంచమహల్ దామరగిద్ద గ్రామానికి చెందిన వసంత కుమారి, రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 7న విధులకు వెళ్లిన సమయంలో, అదే గ్రామానికి చెందిన సాయవ్వ, చాకలి బాలవ్వ, వైద్యనాథ్ తదితరులు ఆమె వద్దకు వచ్చి, ఆమె భర్త ప్రభాకర్ రావు హెచ్బీఎన్ ఫైనాన్స్ పేరుతో తమ వద్ద నుంచి డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఆరోపించారు.ఈ విషయంపై కోర్టులో కేసు నడుస్తోందని వసంత కుమారి వివరించినప్పటికీ, వారు వినకుండా బండెప్ప, కోటగిరి రాములు కలిసి ఆమెను చెట్టుకు తాడుతో కట్టేసి నిర్బంధించారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ, డబ్బులు చెల్లించకపోతే ఊరేగిస్తామని బెదిరించారు.భయాందోళనకు గురైన వసంత కుమారి, సమస్య పరిష్కారం కాకపోతే భూమి అమ్మి డబ్బులు చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో సుమారు గంట తర్వాత ఆమెను వదిలివేశారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై దుర్గా రెడ్డి తెలిపారు.

# జీవన్ రెడ్డి పార్టీ ని వీడటం పై స్పందించిన టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

జీవన్ రెడ్డి లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పార్టీ ని వీడటం



బాధకరంసోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కి విధేయుడు గా ఉన్న జీవన్ రెడ్డి పార్టీ ని వీడటం బాధాకరంజీవన్ రెడ్డి విషయం లో అంతర్గతంగా ఏం జరుగుతుందో ఏఐసీసీ స్థాయిలో చెక్ చేసుకోవాల్సి ఉండాల్సింది.డైరెక్ట్ గా డిల్లీ నాయకత్వమే నేరుగా రంగం లోకి దిగి సమస్యను పరిష్కరించి ఉంటే బాగుండేది.ఇది నా వ్యక్తిగత అభిప్రాయంఎమ్మెల్యే లు, నాయకులు పార్టీలు మారడం ప్రస్తుత రాజకీయాల్లో సహజంజీవన్ రెడ్డి పార్టీ మారడానికి గల కారణాలను బహిరంగగా మీడియా తో బహిరంగ మాట్లాడాలేం. అంతర్గతంగా పార్టీ లో చర్చిస్తాం

# గూడూరు శ్రీగురుపీఠంలో భక్తి శ్రద్ధలతో కాకడ హారతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 09:**మండలంలోని గూడూరు శ్రీగురుపీఠంమరో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతోంది.గురువారం ట్రస్ట్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీదత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు.ఉదయం సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించగా,అనంతరం సాయినాథునికి అభిషేకం,అష్టోత్తర అర్చనలు ఘనంగా జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలు గురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి,ఆశిష్ తివారి ఆధ్వర్యంలో కన్నుల పండుగలా నిర్వహించారు.షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు,దాతల పేర్లతో గోత్రనామాలతో సంకల్ప పూజ చేశారు.అనంతతరం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయత గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో ప్రత్యేక పూజలు,మంగళహారతి సమర్పించారు.మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా మధ్యాహ్న హారతి,సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి,రాత్రి 8:30 గంటలకు షేజ్ హారతి నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ తెలిపారు.భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతిరోజూ భజన కీర్తనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్, జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్,ఎంఈఓ బుచ్చ నాయక్,భీమ్లాతాండ సర్పంచ్ లక్ష్మీ దుర్గ నాయక్,చెన్న నాయక్,కుమ్మరి వీరాస్వామి,కిషన్ నాయక్,సేవకులు కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# వేసిన టెంట్ వెనక్కి పోదు

**- హైదరాబాదు నడిబొడ్డున పోరు కొనసాగిస్తాం**

**- సమస్య పరిష్కారానికి జరిగే పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటాం**

**- ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు**

**- సిఐటియు జిల్లా కార్యదర్శి నరసింహులు**





**అందోలు ఏప్రిల్09 (ప్రజాజ్యోతి):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం కొనసాగిస్తున్న సమ్మె జరుగుతున్న చోట 'వేసిన టెంటు వెనక్కి పోదు' సమస్య పరిష్కారం జరిగే వరకూ పోరాటం కొనసాగుతోంది. అవసరమైతే హైదరాబాదు నడిబొడ్డున పోరాటం సాగిస్తాం అంటూ సిఐటియు జిల్లా కార్యదర్శి నరసింహులు ఆర్టిజన్ల సమ్మెకు మద్దతు ప్రకటించారు. అందోలు జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట రెండవ రోజు కొనసాగుతున్న ఆర్టిజన్ల నిరవధిక పూర్తిస్థాయి సమ్మెలో సిఐటియు నాయకులు జిల్లా కార్యదర్శి నరసింహులు, అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ లు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తూ తమ హక్కులను పొందలేకపోతున్న ఆర్టిజన్ కార్మికుల పక్షాన సిఐటియు నిలబడుతుందని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటంలో పాల్గొని ఈ ప్రభుత్వపు మెడలు వంచుతామన్నారు. సమస్య పరిష్కారానికి జరుగుతున్న పోరులో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఆర్టిజన్లు ప్రభుత్వానికి మెమోరండం ఇచ్చి ఏడాది గడిచినా ప్రభుత్వ తీరులో కదలిక లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అనే న్యాయస్థానాల తీర్పును కూడా పక్కన పెట్టి, ఒకే ఆఫీసులో పనిచేసే ఉద్యోగులకు రెండు విధానాల్లో వేతనాలు ఇస్తూ ప్రభుత్వం 'విభజించు పాలించు' అన్న సూత్రాన్ని అమలు చేస్తుందని మండిపడ్డారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన సభలో సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆర్టిజన్ల నిరవధిక సమ్మెకు మద్దతు తెలియజేసిన విషయం గుర్తు చేశారు. సిఐటియు కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాదని అవసరమైతే హైదరాబాదు నడిబొడ్డున ఆర్టిజన్ సోదరుల కోసం ఉద్యమం చేస్తామన్నారు. జెండాలు, ఎజెండాలు పక్కనపెట్టి పర్మినెంట్ చేయాలనే ఒకే ఎజెండాగా ఉద్యమం కొనసాగాలన్నారు. 30 సంవత్సరాలుగా ఆర్టిజన్లుగా పనిచేసినా కనీస వేతనంతోనే సరిపెడుతున్నారని, ఆర్టిజన్ల పరిస్థితి 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా ఉందని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న తోటి కార్మికులకు అందించే అలవెన్సులు ఆర్టిజెన్లకు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు తీరడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా గత కొన్ని రోజులుగా నిరసనలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. ఆర్టిజన్ కార్మికులను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రంలో చీకటి రోజులు వస్తాయన్నారు.ఆర్టిజన్ల జీవితాలకు విలువ లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల సహనాన్ని పరీక్షించాలనుకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అన్నారు.కన్వర్షన్ చేయాలి..ఒకే రూల్స్ రావాలి ..ఉద్యోగ భద్రత కావాలి.. అంటూ కొనసాగుతున్న ఆర్టిజన్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లకు ప్రభుత్వం ఒప్పుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం నిరవధిక సమ్మెలో ఉన్న ఉద్యోగులతో చర్చలు జరిపి విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కాగా జోగిపేట డివిజన్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు గురువారం బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు తమ సంఘీభావం ప్రకటించారు.

# నానబెట్టిన వాల్ నట్స్.. తింటే మీ శరీరంలో జరిగే మహా అద్భుతాలు

**ప్రకృతి ప్రసాదించిన వరాలలో ఇదొక్కటి**

**యువతి యువకులకు ఇదొక మంచి అద్భుత దివ్య ఔషధం**



**కల్వ్ ర్. 9. ఏప్రిల్..ప్రజా జ్యోతి:** నేటి ఆధునిక యుగంలో తమ ఆరోగ్య ల గురించి అశ్రద్ధ ఎక్కువగా ఉండడం కేవలం కుర్చీలకు పరిమితమై ముందు ల్యాప్టాప్ లో లేక కంప్యూటర్ల ముందు ఉండి తమ మీద శక్తిని ఉపయోగించుకుంటూ కనీసం శరీరానికి శ్రమ అనేది లేకుండా చేయడం ఒక కారణమైతే శరీరం నుంచి వచ్చి చెమటను కూడా ఏసీల రూపంలో దిగమింగుచున్నది మరియు పిజ్జాలు బర్గర్లు ఫాస్ట్ ఫుడ్ ఆహారాలను తీసుకోవడం వలన రకరకాల జీవన సమస్యలు నిద్రలేని ఉబకాయం వంటి సమస్యలు మూల కారణం శరీరక శ్రమ లేకపోవడం ఇటువంటి వారికి కొంచెం చేదోడు వాదోడుగా వాళ్ళ ఉపయోగాలు లాభాల గురించి కొంతవరకు వివరణ.ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది త్వరగా అలసిపోవడం, రోగాల బారిన పడటం చూస్తుంటాం. అందుకే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటానికి డాక్టర్లు, డైటీషియన్లు ఎల్లప్పుడూ మన రోజువారీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్, నట్స్ చేర్చుకోవాలని గట్టిగా సూచిస్తుంటారువీటిలో వాల్ నట్స్ స్థానం ఎంతో ప్రత్యేకం.చాలా మంది వాల్ నట్స్ ను స్నాక్స్ లా పచ్చిగానే తినేస్తుంటారు. అయితే ఆయుర్వేదం, పోషకాహార నిపుణుల ప్రకారం.. వాల్ నట్స్ ను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తినడం వల్ల వాటిలోని పోషక విలువలు రెట్టింపు అవుతాయి. పచ్చిగా తిన్నప్పుడు వాటిపై ఉండే ఫైటిక్ యాసిడ్ వల్ల పోషకాలు శరీరానికి పూర్తిగా అందవు. అదే నానబెడితే ఆ ఆమ్లం తొలగిపోయి, పోషకాలు సులభంగా గ్రహించబడతాయి.కేవలం 15 రోజుల పాటు క్రమం తప్పకుండా నానబెట్టిన వాల్ నట్స్ తింటే మీ శరీరంలో ఎలాంటి అద్భుతమైన మార్పులు జరుగుతాయో ఇక్కడ చూడండి. **జీర్ణవ్యవస్థకు మేలు - మలబద్ధకానికి చెక్:**వాల్ నట్స్ ను నానబెట్టడం వల్ల అవి మెత్తగా మారి, పొట్టలో చాలా తేలికగా జీర్ణమవుతాయి. పచ్చి వాటితో పోలిస్తే ఇవి పొట్టపై ఎలాంటి భారం మోపవు. మీరు తరచుగా మలబద్ధకం, కడుపు ఉబ్బరం లేదా తిన్నది అరగకపోవడం వంటి సమస్యలతో బాధపడుతుంటే ఈ అలవాటును ప్రారంభించండి. కేవలం 15 రోజుల్లోనే మీ జీర్ణక్రియ అద్భుతంగా మెరుగుపడి, రోజంతా పొట్ట ఎంతో తేలికగా, హాయిగా అనిపించడం మీరు గమనిస్తారు. **రోజంతా తగ్గని ఎనర్జీ, ఉత్సాహం:**ఉదయం నిద్రలేవగానే నీరసంగా, ఏ పని చేయబుద్ధి కాకుండా అనిపిస్తుందా అయితే నానబెట్టిన వాల్ నట్స్ మీకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. వీటిలో అత్యధిక శాతంలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, నాణ్యమైన ప్రోటీన్, విటమిన్-ఈ పుష్కలంగా ఉంటాయి. వరుసగా 15 రోజులు వీటిని పరగడుపున తినడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవెల్స్ అమాంతం పెరుగుతాయి. ఉదయం పూట ఆఫీసుకు వెళ్లేవారికి, వ్యాయామం చేసేవారికి ఇది రోజంతా యాక్టివ్ గా ఉండేలా ఇంధనంలా పనిచేస్తుంది. **మెదడు చురుకుదనం - అద్భుతమైన జ్ఞాపకశక్తి:**వాల్ నట్ ను బ్రెయిన్ ఫుడ్(మెదడుకు మేలు చేసే ఆహారం) అని పిలవడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. ఇందులో ఉండే అద్భుతమైన ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాలకు పూర్తి పోషణను అందిస్తాయి. 15 రోజుల పాటు నానబెట్టిన వాల్ నట్స్ తినడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది, ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది.ముఖ్యంగా విద్యార్థులకు, మానసిక ఒత్తిడితో పనిచేసే ఉద్యోగులకు జ్ఞాపకశక్తిని పదును పెట్టడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. మీ మానసిక ప్రశాంతతలో మార్పును మీరే గమనిస్తారు. **గుండె పదిలం - చెడు కొలెస్ట్రాల్ కు బ్రేక్:**ఆరోగ్యకరమైన గుండె కోసం వాల్ నట్స్ ఎంతగానో దోహదపడతాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను (ఎల్. డి.ఎల్ ) కరిగించి, గుండెకు మేలు చేసే మంచి కొలెస్ట్రాల్ ను (హెచ్డీఎల్ ) పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రెండు వారాల పాటు ప్రతిరోజూ నానబెట్టిన వాల్ నట్స్ తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. దీనివల్ల మీ గుండె పనితీరు మెరుగుపడటమే కాకుండా భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధుల ముప్పు గణనీయంగా తగ్గుతుంది. **కాంతివంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం:**అందాన్ని ఇనుమడింపజేసే సహజమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఈ వాల్ నట్స్లో మెండుగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్తో పోరాడి వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు. 15 రోజుల పాటు క్రమం తప్పకుండా వాడితే, చర్మానికి లోపలి నుండి పోషణ అందుతుంది. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గి సహజమైన గ్లో వస్తుంది. అలాగే జుట్టు కుదుళ్లు బలపడి, రాలడం ఆగిపోయి, కేశాలు మృదువుగా మరియు ఒత్తుగా మారుతాయి. **ఎలా తినాలి:**రాత్రి పడుకునే ముందు 2 నుండి 4 వాల్నట్ పప్పులను ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయం నిద్రలేవగానే పరగడుపున ఆ నీటిని పారబోసి, పప్పులను బాగా నమిలి తినాలి. ఎలాగో లాభాలు వస్తున్నాయని అధికంగా తింటే సమస్యలు వస్తాయి వాంతులు కూడా అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి కావున మీతో సేవించి అమితంగా లాభాలు పొందాలి సాధ్యమైనంతవరకు తక్కువ మోదాదులు ఎక్కువ లాభాలు పొందే నాకు కృషి చేయాలి కావున ప్రతి ఒక్కరూ సూచనలు గమనించి తీసుకోవడమే మంచిదని నిపుణులు తెలుపుచున్నారు.



# కాంగ్రెస్‌తోనే పల్లెలు అభివృద్ధి

**- చిల్లంచర్ల సర్పంచ్ సిరాజ్**

**మరిపెడ,ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చిల్లంచర్ల గ్రామ సర్పంచ్ సిరాజ్ తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతో చిల్లంచర్ల గ్రామానికి మంజూరైన సీసీ రోడ్‌ను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిరాజ్ మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు.సీసీ రోడ్ నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, వార్డ్ మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షుడు మురారి యాదగిరి,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

